సంపుటి : 8
సంచిక : 97
పేజీలు : 3

మంగళవారం 28 అక్టోబర్, 2025

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## యూకేలో దారుణం


- భారతీయ యువతిపై అత్యాచారం



**టీ మీడియా , అక్టోబర్ 27 , జాతియం:**

యూకే లో దారుణ ఘటన చోటు చేసుకుంది. భారతీయ యువతి (20)పై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. వెస్ట్‌మిడ్‌ల్యాండ్ లో శనివారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జాతి వివక్షే ఈ దాడికి కారణమని పోలీసులు తెలిపారు. 'ఇది ఓ యువతిపై జరిగిన అత్యంత భయంకరమైన దాడి. కేసు నమోదు చేశాం. నిందితుడి కోసం గాలిస్తున్నాం. చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం' అని సీనియర్ పోలీసు అధికారి రోనన్ టైరర్ తెలిపారు. ఈ మేరకు నిందితుడికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను పోలీసులు విడుదల చేశారు. నిందితుడిని గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు బాధితురాలు పంజాబీ యువతి అని సిక్కు ఫెడరేషన్ యూకే వెల్లడించింది. దుండగుడు ఆమె ఇంటి తలుపు బద్దలు కొట్టి అత్యాచారానికి ఒడిగట్టినట్లు తెలిపింది. కాగా, గత నెల ఓ సిక్కు మహిళపై దుండగుడు లైంగిక దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరవకముందే మరో యువతిపై దాడి స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది.

# తరుము కొచ్చిన మొంథా తుఫాన్



## తెలుగు రాష్ట్రాల్లో ఎఫెక్ట్

- విమానలు, రైళ్లను రద్దు
- వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు

**టీ మీడియా, అక్టోబర్ 27, హైదరాబాద్ బ్యూరో :**

మొంథా తుఫానుతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో తెలంగాణలో వర్షాలపై హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక అప్డేట్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.. ఈ మేరకు కీలక ప్రకటన విడుదల చేసింది.

**28 నాటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం**

ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన వాయుగుండం ఇవాళ తీవ్ర వాయుగుండంగా మారి అదే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రాగల 24 గంటల్లో ఈ తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశలో కదిలి మరింత బలపడి తుపానుగా మారి నైరుతి బంగాళాఖాతం, దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. తదుపరి ఈ తుపాను మొదట వాయవ్య దిశలో తదుపరి ఉత్తర వాయవ్య దిశలో కదిలి మరింత బలపడి ఈ నెల 28 నాటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వెల్లడించారు.


**విమానలు, రైళ్లను రద్దు**

ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లను రద్దు చేయగా తాజాగా పలు విమాన సర్వీసులు కూడా రద్దయ్యాయి. విజయవాడ, విశాఖ విమానాశ్రయాల మీదుగా రాకపోకలు సాగించే ఎయిరిండియా, ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విజయవాడ - ఢిల్లీ వెళ్లే విమానాలు మినహా మిగిలిన ఎయిరిండియా సర్వీసులను రద్దు చేశారు. ఈ మేరకు ఇప్పటికే ప్రయాణికులకు సమాచారం ఇచ్చినట్లు ఎయిరిండియా తెలిపింది.

**పరిస్థితులకు అనుగుణంగా బస్సులు**

తుఫాను దృష్ట్యా ఏపీఎస్?ఆర్టీసీ అప్రమత్తమైంది. వేగంగా ఈదురు గాలులు, భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల అధికారులతో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఎండీ దిశానిర్దేశం చేశారు. పరిస్థితులకు అనుగుణంగా బస్సులు నడపాలని ఆదేశించారు. ఎక్కడా ప్రమాదాలకు తావివ్వకుండా బస్సులు నడపాలని ప్రయాణికుల రద్దీ మేరకు మాత్రమే దూరప్రాంత బస్సులు నడపాలని సూచించారు. రద్దీ లేని ప్రాంతాలకు అవసరమైతే సర్వీసులు నిలిపివేయాలని ఎండీ సూచించారు. వంతెనలు, రోడ్లపై వాగులు, ప్రవహించే ప్రాంతాలకు బస్సులు నిలిపివేయాలని నిర్దేశించారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల





వినతి మేరకు వెంటనే బస్సులు ఏర్పాటు చేయాలని అలానే బస్టాండ్లలో ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఎండీ నిర్దేశించారు.

**విద్యుత్ శాఖ అప్రమత్తం**

తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న జిల్లాల్లో క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు. తుపాను ప్రభావం తక్కువగా ఉన్న జిల్లాల నుంచి ముందుగానే సిబ్బందిని రప్పించి ఆయా ప్రాంతాల్లో సన్నద్ధంగా ఉంచామని వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ అందుకు అణుగుణంగా చర్యలు చేపడుతున్నామని సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు

**తెలంగాణలోని జిల్లాల్లో...**

తెలంగాణలోనూ మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాలపై ప్రభావం అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం,



బుధవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కొమురంభీం, మంచిర్యాల, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు నమోదవుతాయని.. దీనికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## ప్రభుత్వం అలర్ట్

తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అధికారులు కోరారు. కాకినాడ జిల్లాలో మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, అక్కడ పలు పాఠశాలలకు వరుసగా 5 రోజుల పాటు సెలవులు ప్రకటించారు. ఇతర జిల్లాలైన కృష్ణా, బాపట్ల, తూర్పుగోదావరి, ఏలూరు, పల్నాడు, అన్నమయ్య, కడప జిల్లాల్లోనూ ఒకటి నుంచి మూడు రోజుల వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల ఫిర్యాదులు, అత్యవసర పరిస్థితులకు తక్షణమే స్పందించేలా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.



## మొంథా తుపాను ప్రభావం

### సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్

**టీ మీడియా , అక్టోబర్ 27 , అమరావతి :**

మొంథా తుపాను ప్రభావంపై సీఎం చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం ప్రధానికి వివరించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్?కు సీఎం సూచించారు. మొంథా తుపానుపై ఆర్టీజీఎస్?లో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం కాకినాడకు 680 కిమీ దూరంలో మొంథా తుపాను కేంద్రీకృతమై ఉందని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. 16 కి.మీ వేగంతో తుపాను తీరాన్ని సమీపిస్తుందని అధికారులు తెలిపారు. ఈ రోజు, రేపు కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని అధికారులు సీఎంకి తెలిపారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. రేపు రాత్రికి తుపాను తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. ప్రతీ గంటకు తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీక్షకు మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సహాయక చర్యల కోసం రూ.19 కోట్లు విడుదల:**

"మొంథా" తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు చర్యలు చేపట్టింది. తుపాను ప్రభావం దృష్ట్యా అధికారులకు సెలవులు రద్దు చేశారు. ప్రభుత్వం సహాయక చర్యల కోసం రూ.19 కోట్లు విడుదల చేసింది. ఎస్డీఆర్ఎఫ్, ఏపీఎస్డీఎంఏ కేంద్రాలు, 16 శాటిలైట్ ఫోన్లు ఏర్పాటు చేశారు. 57 తీర ప్రాంత మండలాల పరిధిలో 219 తుపాను షెల్టర్లు ఏర్పాటు చేశారు. సముద్రంలోని 62 మెకనైజ్డ్ బోట్లను ఒడ్డుకు రప్పిస్తున్నారు. సముద్ర తీరాల్లో పర్యాటకుల రాకపోకలపై నిషేధం విధించారు.

**విద్యా సంస్థలకు ఎల్లుండి వరకు సెలవులు:**

అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో విద్యా సంస్థలకు ఎల్లుండి వరకు సెలవులు ప్రకటించారు. పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, కడపలో విద్యా సంస్థలకు రేపటి వరకు సెలవులు ప్రకటించారు. నెల్లూరు జిల్లాలోని విద్యా సంస్థలకు కలెక్టర్ హిమాన్షు శుక్లా నేడు సెలవు ప్రకటించారు. తుపాను దృష్ట్యా జిల్లాల్లో విపత్తు బృందాలు మోహరించాయి. సహాయక చర్యల కోసం 9 ఎస్డీఆర్ఎఫ్, 7 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉంచారు. తుపాను దృష్ట్యా జిల్లాలకు టీఆర్-27 కింద నిధులు మంజూరు చేశారు. వీటితో సహాయ శిబిరాలు, తాగునీరు, ఆహర ఏర్పాట్లు చేస్తున్నారు. విజయనగరం జిల్లాలోని ముక్కాం తీరప్రాంత గ్రామంలో జిల్లా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్ పర్యటించారు. మత్స్యకారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

## రెండేండ్లలో 100 మందికిపైగా గురుకుల విద్యార్థులు మృతి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**టీ మీడియా , అక్టోబర్ 27 ,హైదరాబాద్:**

మూడు రోజుల క్రితం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వర్షిత (15) ఆత్మహత్య చేసుకున్న ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. వర్షిత ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారకమన్నారు. ఆమె కుటుంబానికి తీవ్ర సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గురుకులాలు ఎంతో వృద్ధి సాధించాయని చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలల స్థాయి దిగజారిందని విమర్శించారు. రెండేండ్లలో 100 మందికిపైగా గురుకుల విద్యార్థులు మరణించారన్నారు. విద్యార్థుల మరణాలపై కాంగ్రెస్ సర్కార్ కనీసం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి బాధ్యతలేదంటూ మండిపడ్డారు. సానుభూతి, జవాబుదారీతనం అసలే లేవని దుయ్యబట్టారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాంపూర్‌కు చెందిన మమత, తిరుపతి దంపతుల కూతురు శ్రీవర్షిత (15) వంగరలోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్నది. దీపావళి సెలవులకు వెళ్లిన శ్రీ వర్షిత ఈ నెల 23న తిరిగి పాఠశాలకు వచ్చింది. గత శుక్రవారం ఉదయం (ఈ నెల 24) పాఠశాల సిబ్బంది సెల్‌ఫోన్ నుంచి ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వేధిస్తున్నారని, తనను వెంటనే తీసుకెళ్లాలని, ఇక్కడ ఉండలేనని మొరపెట్టుకున్నది. దీంతో తల్లిదండ్రులు తీసుకెళ్లేందుకు పాఠశాలకు వస్తున్నట్టు బదులిచ్చారు. ప్రార్థనా సమయం కావడంతో విద్యార్థులంతా బయటకు రాగా, శ్రీవర్షిత కనిపించలేదు. దీంతో డార్మెటరీ హాల్‌కు వెళ్లి చూడగా చున్నీతో ఉరేసుకొని విగత జీవిలా కనిపించింది. కాగా, వర్షిత మృతదేహాన్ని కూడా అంబులెన్సులో కాకుండా ట్రాక్టర్లో తరలించడం తోటి విద్యార్థినులతోపాటు అందరినీ కలచివేసింది.

## తుపానుగా మారిన వాయుగుండం

- శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు రెడ్ అలర్ట్

**టీ మీడియా , అక్టోబర్ 27 , అమరావతి :**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడింది. ఇది 'మొంథా' తుపానుగా మారినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది బంగాళాఖాతంలో "నైరుతి-ఆగ్నేయ మధ్య కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 16 కిలోమీటర్ల వేగంతో కదిలింది. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. విశాఖకు దక్షిణ ఆగ్నేయంగా 710 కిలోమీటర్ల దూరంలో, కాకినాడకు ఆగ్నేయంగా 680 కిలోమీటర్ల దూరంలో, చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 600 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంది. తీరం వెంట 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో మంగళవారం తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.



### సహాయక చర్యల కోసం రూ.19 కోట్లు విడుదల

"మొంథా" తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు చర్యలు చేపట్టింది. తుపాను ప్రభావం దృష్ట్యా అధికారులకు సెలవులు రద్దు చేశారు. ప్రభుత్వం సహాయక చర్యల కోసం రూ.19 కోట్లు విడుదల చేసింది. ఎస్డీఆర్ఎఫ్, ఏపీఎస్డీఎంఏ కేంద్రాలు, 16 శాటిలైట్ ఫోన్లు ఏర్పాటు చేశారు. 57 తీర ప్రాంత మండలాల పరిధిలో 219 తుపాను షెల్టర్లు ఏర్పాటు చేశారు. సముద్రంలోని 62 మెకనైజ్డ్ బోట్లను ఒడ్డుకు రప్పిస్తున్నారు. సముద్ర తీరాల్లో పర్యాటకుల రాకపోకలపై నిషేధం విధించారు.

### విద్యా సంస్థలకు ఎల్లుండి వరకు సెలవులు

అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో విద్యా సంస్థలకు ఎల్లుండి వరకు సెలవులు ప్రకటించారు. పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, కడపలో విద్యా సంస్థలకు రేపటి వరకు సెలవులు ప్రకటించారు. నెల్లూరు జిల్లాలోని విద్యా సంస్థలకు కలెక్టర్ హిమాన్షు శుక్లా నేడు సెలవు ప్రకటించారు. తుపాను దృష్ట్యా జిల్లాల్లో విపత్తు బృందాలు మోహరించాయి. సహాయక చర్యల కోసం 9 ఎస్డీఆర్ఎఫ్, 7 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉంచారు. తుపాను దృష్ట్యా జిల్లాలకు టీఆర్-27 కింద నిధులు మంజూరు చేశారు. వీటితో సహాయ శిబిరాలు, తాగునీరు, ఆహర ఏర్పాట్లు చేస్తున్నారు. విజయనగరం జిల్లాలోని ముక్కాం తీరప్రాంత గ్రామంలో జిల్లా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్ పర్యటించారు. మత్స్యకారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

### తుపాను ప్రభావంపై సమీక్ష

తుపాను ప్రభావంపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. విజయవాడ కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబుతో పాటు వివిధ శాఖల అధికారుల సమీక్షలో పాల్గొన్నారు. తుపాను అప్రమత్తత, అన్ని శాఖల సమన్వయంపై కలెక్టర్ చర్చించారు. కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల స్థాయిల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. తుపాను ప్రభావం తగ్గే వరకు వరి, పత్తి కోతలు చేయొద్దని కలెక్టర్ విజ్ఞప్తిచేశారు.

### 'మొంథా' ఎఫెక్ట్ - ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్

'మొంథా' తుపాను ప్రభావంతో ఏపీ లోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో చిరు జల్లులు కురుస్తున్నాయి. కాకినాడలో ఈ ఉదయం చిరు జల్లులు పడగా, ఉదయం 10 గంటల సమయం తర్వాత వర్షం తీవ్రత పెరిగింది.

### రాయలసీమ జిల్లాకు ఆరెంజ్? అలర్ట్ జారీ

నేడు శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లాల వరకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాయలసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మత్స్యకారులు ఐదు రోజుల పాటు వేటకు వెళ్లొద్దన్నారు. అన్ని పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలను అధికారులు జారీ చేశారు. మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఒకట్రెండు చోట్ల అత్యంత భారీ వర్ష సూచనలు ఉన్నట్లు చెప్పారు. తీర ప్రాంతాల్లో ఉండే ప్రజల కోసం అధికారులు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

- కేంద్రానికి జస్టిస్ గవాయ్ సిఫార్సు




**టీ మీడియా , అక్టోబర్ 27 , ఢిల్లీ బ్యూరో :**

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. జస్టిస్? సూర్యకాంత్?ను సీజేఐగా నియమించాలంటూ కేంద్ర న్యాయశాఖకు ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్? గవాయ్ ప్రతిపాదన చేశారు. ప్రస్తుత సీజేఐ పదవీకాలం నవంబర్?23వ తేదీన ముగియనుంది. నవంబర్? 24న 53వ సీజేఐగాబాధ్యతలుస్వీకరించనున్నారు. సీజేఐ పదవీ విరమణకు నెల రోజుల ముందుగా తదుపరి ప్రధాన న్యాయమూర్తి నియామక ప్రక్రియను ప్రారంభించడం సంప్రదాయంగా వస్తోంది. సాధారణంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో అత్యంత సీనియర్‌ను ఈ పదవి వరిస్తుంది. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో అత్యంత సీనియర్ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. ఈ క్రమంలో జస్టిస్ సూర్యకాంత్ పేరును సీజేఐ జస్టిస్ గవాయ్ ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. రాష్ట్రపతి అధికారికంగా నియమించిన తర్వాత నవంబర్ 24న జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం చేయనున్నారు. దాదాపు 15 నెలల పాటు అంటే 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగనున్నారు. జస్టిస్ సూర్యకాంత్? 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో మధ్యతరగతి

మిగతా 3లో..

# దెబ్బతిన్న విద్యుత్ నాలుగో యూనిట్

- **అసలేం జరుగుతోంది**



**టీ మీడియా , అక్టోబర్ 27 , శ్రీశైలం :**
శ్రీశైలం జల విద్యుత్? కేంద్రంలో 150 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల నాలుగో యూనిట్ మళ్లీ పాడైంది. మరమ్మతుల అనంతరం విద్యుదుత్పత్తిని ప్రారంభించిన 10 గంటల్లోనే మళ్లీ ట్రిప్ అయి, పూర్తిగా నిలిచిపోయింది. ఈ విధంగా పూర్తిగా పాడవడం రెండోసారి. ఈ కేంద్రంలో మొత్తం 6 విద్యుత్ యూనిట్లు ఉన్నాయి. ఒక్కోదాని స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం 150 మెగావాట్లు ఉంటుంది. అగ్ని ప్రమాదం కారణంగా 2020 ఆగస్టు 20వ తేదీన 4వ యూనిట్ కాలిపోయింది. 2021 సెప్టెంబరులో రూ.68 కోట్లతో మరమ్మతు పనులను ప్రారంభించారు. 2022 ఆగస్టు నెలలో పనులు పూర్తయ్యాయి. 2023 ఆగస్టు 15న ఉత్పత్తిని తిరిగి ప్రారంభించారు. ఇది కేవలం 80 గంటలు మాత్రమే పనిచేయగా, వైండింగ్ కాలి తొలిసారి పాడైంది. రిపేర్? చేపట్టడంలో రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) జాప్యం చేసింది. ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత ఈ నెల 2వ తేదీన పనులు పూర్తయ్యాయి. అదే రోజు రాత్రి ఉత్పత్తి ప్రారంభించిన 10 గంటల్లోనే మళ్లీ పాడవడం గమనార్హం.

**డిస్కంలపై ఆర్థికభారం**
2020 ఆగస్టు నెల నుంచి ఇప్పటివరకూ నాలుగో యూనిట్‌లో ఐదేళ్లపాటు రోజుకు 30 లక్షల యూనిట్ల విద్యుదుత్పత్తి నిలిచిపోయిందని అంచనా. దీంతో జెన్‌కోకు సుమారు రూ.వెయ్యి కోట్ల ఉత్పత్తి నష్టం వాటిల్లింది. డిమాండ్ పెరిగిన సమయంలో ఒక్కో రోజు రూ.5 నుంచి రూ.10 వరకు గరిష్ఠ ధరకు 'భారత ఇంధన ఎక్స్ఛేంజీ'(ఐఈఎక్స్)లో తెలంగాణ డిస్కంలు కొంటున్నాయి. శ్రీశైలం జలవిద్యుత్? కేంద్రంలో కేవలం రూ.2కే యూనిట్ ఉత్పత్తవుతుంది. అయినా ఐదేళ్లుగా యూనిట్‌ను సక్రమంగా నడిపించకపోవడం, మార్కెట్‌లో అధిక ధరలకు కరెంట్?ను కొనుగోలు చేయాల్సి రావడంతో డిస్కంలపై ఆర్థిక భారం పడుతోంది.

**మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం**
వాస్తవానికి శ్రీశైలం జల విద్యుత్? కేంద్రంలో అగ్నిప్రమాదం జరిగి 9 మంది మరణించిప్పటికీ, రూ.1000 కోట్ల విద్యుదుత్పత్తి నష్టం వాటిల్లినా ఒక్క ఉద్యోగిపైనా జెన్‌కో చర్యలు తీసుకోలేదు. చివరికి కాలిన 4వ యూనిట్ మరమ్మతు విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. ఇందులో స్టేటర్, రొటవేటర్ మరమ్మతు పనుల టెండర్లను రెండు వేర్వేరు కంపెనీలకు రూ.14.90 కోట్లతో టెండర్లను అప్పగించారు. వాటి మధ్య సమన్వయం లేకపోవడం వల్ల మరమ్మతులపై నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా ఆరోపణలున్నాయి.

**ఆ విషయాలపై స్పష్టత లేదు**
2022లో మరమ్మతులు పూర్తి చేసి, ఉత్పత్తిని తిరిగి ప్రారంభించిన వెంటనే స్టేటర్, రొటవేటర్‌ల మధ్య గ్యాప్ ఎక్కువగా ఏర్పడి విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ నిలిచిపోయింది. ఈ సమస్యపై పూర్తిగా అధ్యయనం చేయకుండానే 2024 ఆగస్టులో ఒకే కంపెనీకి బాధ్యతలను అప్పగించారు. తొలుత మరమ్మతులు చేసిన రెండు కంపెనీలతో తిరిగి ఎందుకు పనులు చేయించలేదనేది ప్రశ్నార్థకమే. దేశంలో కొత్త విద్యుత్కేంద్రం నిర్మాణానికి నాలుగేళ్ల సమయం సరిపోతుందని కేంద్ర విద్యుత్‌శాఖ మార్గదర్శకాలున్నాయి. కానీ, ఒక విద్యుత్? కేంద్రంలో పాడైన ఒక యూనిట్ మరమ్మతులే ఐదేళ్లయినా పూర్తి కాకపోవడమనేది గమనార్హం. మరమ్మతులు చేపట్టిన ప్రైవేటు సంస్థపై జెన్‌కో తాజాగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని హెచ్చరించినట్లుగా సమాచారం. ఈ నెల 29న నిపుణులతో అధ్యయనం చేయించి చెబుతామని ఆ కంపెనీ చెబుతోంది. ఈ యూనిట్‌లో వచ్చే ఏడాది వర్షాకాలంలో వరదలు వచ్చేదాకా విద్యుదుత్పత్తి కష్టమేనని, దీంతో రోజుకు రూ.60 లక్షల నష్టం తప్పదని తెలుస్తోంది. ఈ విషయమై జెన్‌కో సీఎండీ హరీశ్‌ను వివరణ కోరగా మరమ్మతులు చేసిన సంస్థ 15 రోజుల్లో పూర్తి వివరణ ఇస్తామని తెలిపిందని వెల్లడించారు.



## తల్లీబిడ్డ సజీవదహనం బాధాకరం

- **పద్మా దేవేందర్ రెడ్డి**

**టీ మీడియా , అక్టోబర్ 27, మెదక్ :**
మెదక్ మండలం శివ్వాయిపల్లి గ్రామానికి చెందిన మంగ సంధ్యారాణి ఆమె కుమార్తె మంగ చందన ఈ నెల 24న తెల్లవారుజామున కర్నూలు సమీపంలో బస్సు తగులబడిపోయిన ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. పోస్టుమార్టం అనంతరం వారి మృతదేహాలను కుటుంబసభ్యులు స్వగ్రామానికి చేర్చారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం పద్మా దేవేందర్ రెడ్డి శివ్వాయిపల్లి పల్లి గ్రామానికి చేరుకొని సంధ్యారాణి, చందనల మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులు ఆనంద గౌడ్, సిద్ధ గౌడ్‌లను పరామర్శించారు. బస్సు ప్రమాదంలో తల్లీకుమార్తె సజీవ దాహనం కావడం చాలా బాధాకరమని అన్నారు. వారి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు కొత్తపల్లి కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ సిద్దయ్య, మాజీ సర్పంచ్ మాదవి రవీందర్, పాపన్నపేట్ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, నాయకులు నరేందర్, విట్టల్ తదితరులు ఉన్నారు.

# డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

- **కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ**
- **భారీ పోలీసు బందోబస్తు**

**టీ మీడియా, అక్టోబర్ 27, మెదక్ ప్రతినిధి:**
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మెదక్ బోధన్ రోడ్ లోని వెంకటేశ్వర గార్డెన్ లో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1420 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ రాహుల్ రాజ్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వెంకటేశ్వర గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా లాటరీ ప్రక్రియ కొనసాగించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీడియాతో మాట్లాడుతూమెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులు ఉన్నాయని మెదక్ వెంకటేశ్వర గార్డెన్లో అత్యంత పారదర్శకంగా ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా లక్కీ డ్రా తీయడం జరిగిందన్నారు. ఇందులో రిజర్వేషన్ ప్రాతిపదికలో భాగంగా గాను ఎస్టి -01, ఎస్సీ-06 , గౌడ కులానికి సంబంధించి-09 మొత్తం 16 షాపులు కేటాయించామన్నారు, మిగతా 33 షాపులు అన్ రిజర్వ్ కింద కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో 18 షాపులకు మహిళలు లాటరీ గెలుచుకోగా, 31 షాపులకు పురుషులు దక్కించుకోవడం జరిగిందన్నారు. మద్యం టెండర్లు దక్కించుకున్న వారు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## యూపీఎస్‌సీ అభ్యర్థి హత్య కేసులో

- **లివిన్ పార్ట్నర్‌తో పాటు ఇద్దరి అరెస్టు**



**టీ మీడియా , అక్టోబర్ 27 , న్యూఢిల్లీ:**
ఢిల్లీలోని గాంధీ విహార్ ఏరియాలో యూపీఎస్సీ ప్రిపేరవుతున్న 32 ఏళ్ల అభ్యర్థి అనుమానాస్పద రీతిలో మృతిచెందిన విషయం తెలిసిందే. రాంకేశ్ మీనా అనే వ్యక్తి తన ఫ్లాట్‌లో మంటల్లో కాలి ప్రాణాలు విడిచాడు. అయితే ఈ కేసులో ఢిల్లీ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. అతనితో సహజీవనం చేస్తున్న అమ్మాయితో పాటు మర్డర్‌లో భాగమైన మరో ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. ఫోరెన్సిక్ సైన్సులో బీఎస్సీ చదువుతున్న 21 ఏళ్ల అమ్మాయిని, ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్‌ను, అతని స్నేహితుడిని అరెస్టు చేశారు. వీళ్లంతా యూపీలోని మొరాదాబాద్ నివాసితులు. బాధిత వ్యక్తితో యూపీ మహిళ గత కొన్నాళ్ల నుంచి లివిన్ రిలేషన్‌లో ఉన్నది. అయితే మరో ఇద్దరితో కలిసి యూపీఎస్‌సీ ప్రిపేరవుతున్న మీనా అనే వ్యక్తిని హత్య చేయించింది. ఆ హత్యను అగ్నిప్రమాదంగా చిత్రీకరించేలా ప్రయత్నించినట్లు పోలీసులు వెల్లడించారు. గాంధీ విహార్ బిల్డింగ్‌లోని నాలుగవ అంతస్తులో రాంకేశ్ మీనా నివాసం ఉంటున్నాడు. అక్టోబర్ 6వ తేదీన ప్రమాదం జరిగినట్లు పోలీసులకు సమాచారం వెళ్లింది. ఏసీ బ్లాస్ట్ కావడం వల్ల అగ్ని ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. అయితే మంటల్ని ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో ఓ కాలిన మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు ఆ తర్వాత దర్యాప్తు చేపట్టారు. అయితే అక్టోబర్ 5వ తేదీ రాత్రి సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. ముఖానికి బట్ట కట్టుకున్న ఇద్దరు వ్యక్తులు ఆ బిల్డింగ్‌లోకి ప్రవేశించారు. ఆ తర్వాత ఓ అమ్మాయి ఓ వ్యక్తితో బయటకు వెళ్తున్నట్లు గుర్తించారు. వాళ్లు వెళ్లిన కాసేపటికి ఆ ఇంట్లో మంటలు వ్యాపించాయి. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఆ అమ్మాయి కాల్ రికార్డులను పరిశీలించారు. క్రైంసీన్‌లో మహిళ ఉన్నట్లు భావించిన పోలీసులు ఆమె కోసం మొరాదాబాద్‌లో తనిఖీలు నిర్వహించారు. అక్టోబర్ 18వ తేదీన ఆమెను అదుపులోకి తీసుకున్నారు. నేరం చేసినట్లు ఆ మహిళ అంగీకరించింది. తనకు సహకరించిన ఇద్దరు వ్యక్తుల పేర్లను కూడా వెల్లడించింది. పోలీసుల విచారణలో ఆ అమ్మాయి కొన్ని విషయాలను వెల్లడించింది. తనకు చెందిన కొన్ని అసభ్యకర వీడియోలను మీనా షుట్ చేశాడని, వాటిని డిలీట్ చేసేందుకు నిరాకరించాడని ఆ అమ్మాయి చెప్పింది. బాధితుడు మీనాను తొలుత గొంతు నులిమి చంపేశారు. ఆ తర్వాత అతనిపై నూనె, నెయ్యి, మద్యం పోశారు. అమ్మాయి మాజీ ప్రియుడు గతంలో ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశాడు. ఆ అనుభవంతో గ్యాస్ సిలిండర్ వాల్వ్ ఓపెన్ చేసిన అతను.. దానికి నిప్పు అంటుకునేలా చేశాడు. దీంతో ఆ సిలిండర్ పేలింది. బాధితుడికి చెందిన హార్డ్ డిస్క్, ల్యాప్‌టాప్స్, ఇతర వస్తువులతో నిందితులు పరారీ అయ్యారు. నిందితుల నుంచి హార్డ్ డిస్క్, ట్రాలీ బ్యాగ్, రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగనున్నది.

## గ్యాస్ ప్రమాదాలు

- **రూ.30 లక్షల బీమా పొందొచ్చు**

**టీ మీడియా , అక్టోబర్ 27 , అమరావతి :**



ఎక్కడో ఒకచోట తరచూ గ్యాస్ ప్రమాదాలు జరుగుతుంటాయి. అలా ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడడం, ఆస్తి, ప్రాణ నష్టం సంభవిస్తుంటాయి. గ్యాస్‌తో ఎన్ని లాభాలు ఉన్నాయో అప్రమత్తంగా లేకుంటే అంతే స్థాయిలో నష్టపోవాల్సి వస్తుంది. మనం జాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరిగితే వినియోగదారుల కుటుంబానికి గరిష్ఠంగా రూ.30 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదు. గ్యాస్ బుక్ చేసుకున్నప్పుడు పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా బీమా వర్తించడం ప్రారంభమవుతుంది. ప్రజల్లో దీనిపై సరైన అవగాహన లేక పలు క్లైంలు చేయకుండా నష్టపోతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్/ఏజెన్సీకి సమాచారం అందించాలి. వారు వచ్చి విచారణ జరుపుతారు. సిలిండర్ పేలడంతో ప్రమాదం జరిగిందని భావిస్తే సదరు డిస్ట్రిబ్యూటర్ ఆయిల్ కంపెనీకి, బీమా సంస్థలకు సమాచారం అందిస్తారు. మరణ ధ్రువీకరణ పత్రం, పోస్టుమార్టం నివేదిక, మెడికల్ బిల్లులు, రసీదులు ఇవ్వాలి. గత నెల 4న ముప్పాళ్ల మండలంలోని చాగంటివారిపాలెంకు చెందిన గృహిణి లక్ష్మి ఇంట్లో పిండి వంటలు చేస్తూ వంటగ్యాస్ సిలిండర్ లీకై జరిగిన ప్రమాదంలో గాయాలపాలయ్యారు. గతంలోనూ సత్తెనపల్లి, నరసరావుపేట, పిడుగురాళ్ల, చిలకలూరిపేటలోనూ గ్యాస్ సిలిండర్లతో ప్రమాదాలు జరిగాయి. ప్రతి ఇంట్లో ఎల్‌పీజీ వంటగ్యాస్ సిలిండర్ ఉంటోంది. వీటితో ప్రమాదాలు ఇటీవల పెరుగుతున్నాయి. అవగాహనలేక నిర్లక్ష్యంతో జరిగే ప్రమాదాలతో కొందరు మృత్యువాత పడుతున్నారు. ప్రమాదాల సమయంలో వినియోగదారుల కుటుంబానికి గరిష్ఠంగా రూ.30 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. దీనికి రూపాయి కూడా చెల్లించక్కర్లేదు. గ్యాస్ బుక్ చేసుకున్నప్పుడు పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా ఈ బీమా వర్తింపజేస్తారు. సరైన అవగాహనతో బీమా ప్రయోజనాల్ని అందుకోవచ్చు.

**పరిహారం అందుకోండి ఇలా**
ఎల్‌పీజీ వంట గ్యాస్ సిలిండర్‌తో ఆస్తినష్టం వాటిల్లితే రూ.2 లక్షలు బీమా అందుతుంది. ఒకవేళ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే రూ.6 లక్షలు చెల్లిస్తారు. ప్రమాదం బారినపడి చికిత్స పొందుతున్న ఒక్కో సభ్యుడికి రూ.2 లక్షలు, తక్షణ సాయం కింద రూ.25 వేలు అందిస్తారు. వినియోగదారుడిగా ఉన్న కుటుంబం మొత్తానికి గరిష్ఠంగా రూ.30 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. బీమా ప్రయోజనాలు : ప్రమాదం జరిగిన వెంటనే సమీప పోలీసు స్టేషన్, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్, ఏజెన్సీకి సమాచారం అందిస్తే విచారణ చేస్తారు. సిలిండర్ పేలడంతో ప్రమాదం సంభవించినట్లు నిర్ధారిస్తే సదరు డిస్ట్రిబ్యూటర్ ఆయిల్ కంపెనీకి, బీమా సంస్థకు సమాచారం అందిస్తారు. పరిహారం పొందేందుకు మరణ ధ్రువీకరణ పత్రం, పోస్టుమార్టం నివేదిక, వైద్య బిల్లుల రసీదులు సమర్పించాల్సి ఉంటుంది. పౌరసరఫరాలశాఖ బీమా ప్రయోజనాలపై వంట గ్యాస్ వినియోగదారుల్లో విస్తృత అవగాహన పెంపొందించాల్సిన అవసరముంది.

## సీబీఐకి డిజిటల్ అరెస్ట్ కేసులు

- **సుప్రీంకోర్టు కీలక నిర్ణయం**

**టీ మీడియా , అక్టోబర్ 27 ,న్యూఢిల్లీ:**



దేశవ్యాప్తంగా నమోదవుతున్న డిజిటల్ అరెస్టు కేసులపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. డిజిటల్ అరెస్ట్ కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని సుప్రీంకోర్టుసోమవారం కోరింది. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో నమోదైన ఎఫ్ఐఆర్‌ల వివరాలను కోరింది. డిజిటల్ అరెస్ట్ కేసులపై అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. నవంబర్ 3న మోసగాళ్లచే మోసం చేయబడిన వృద్ధ మహిళ ఫిర్యాదుపై తాము నమోదు చేసిన సుమోటు కేసులను పోస్ట్ చేసింది. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ కేసులు మయన్మార్, థాయిలాండ్ వంటి ఆఫ్-షోర్ ప్రాంతాల నుండి ఉద్భవిస్తున్నాయని సీబీఐ తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనలను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ కేసులను దర్యాప్తు చేయడానికి ఒక ప్రణాళికను రూపొందించాలని దర్యాప్తు సంస్థను ఆదేశించింది. విద్యార్థినులు రోదిస్తున్న వీడియోను కేటీఆర్ పోస్టు చేశారు.

# 100 గ్రాముల బంగారం రూ.6 లక్షలకే

- **నమ్మితే నట్టేట ముంచేశాడు**



**టీ మీడియా , అక్టోబర్ 27 ,హైదరాబాద్:**
బంగారం ధర అకాశాన్నంటుతోంది. సామాన్యులు కొనలేనంతగా పెరిగిపోతోంది. దీంతో బంగారం ఆశచూపి నేరగాళ్లు ఎన్నో కొత్త రకాల మోసాలకు పాల్పడుతున్నారు. ఈ తరహా మోసాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చాలా మంది బంగారం ధర ఎక్కడ తక్కువగా లభిస్తుందా అని ఆలోచిస్తున్నారు. ఆఫర్లు ఎక్కడ దొరుకుతాయా అని వెతుకుతున్నారు. ఇలాంటి వారినే లక్ష్యంగా చేసుకుని మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. బయట మార్కెట్? కంటే తక్కువ ధరకే బంగారాన్ని ఇప్పిస్తాం అని కొందరు, ఎక్కువ ధరకు తాకట్టు పెట్టుకుంటామని మరికొందరు ప్రజలను నమ్మిస్తూ రూ.కోట్లలో సొమ్ము కాజేస్తున్నారు. ఈ తరహా మోసాలు నిత్యం పెరిగిపోతున్నాయి.

**100 గ్రాముల బంగారం రూ.6 లక్షలకే**
హైదరాబాద్?లోని బాచుపల్లికి చెందిన ఐటీ ఉద్యోగిని స్నేహితుడి ద్వారా పరిచయమైన వ్యక్తి కలిశాడు. 100 గ్రాముల బంగారాన్ని రూ.6 లక్షలకే ఇస్తామని చెప్పడంతో మొదటిలో నమ్మకపోయినా చివరిలో అతడి మాటలు నమ్మి డబ్బులు పంపాడు. బంగారం కూడా డెలివరీ అయ్యింది. దీంతో ఆ వ్యక్తిపై ఐటీ ఉద్యోగికి నమ్మకం కుదిరింది.

**రూ.3000కే గ్రాము బంగారం అంటూ**
ఈసారి మోసగాడు రూ.3000కే గ్రాము బంగారం లభ్యమవుతుందని చెప్పాడు. వీలైనంత త్వరగా కొనుగోలు చేయడం ఎంతో మంచిదని అన్నాడు. బంగారం తక్కువ ధరకు వస్తుందని నమ్మబలికాడు. దీంతో ఐటీ ఉద్యోగి అతని మాటలు నమ్మి రూ.1.75 కోట్లు బదిలీ చేశాడు. ఇదే తరహాలో పలుమార్లు అతనిని నమ్మించిన నిందితుడు మొత్తం రూ.5.6 కోట్లు మోసగించాడు.

**తెలిసిన వారే బాధితులు**
బంగారం పేరుతో జరిగే మోసాల్లో నిందితులకు తెలిసినవారే ఎక్కువ మంది బాధితులవుతున్నారు. తొలుత కొద్ది మొత్తంలో బంగారాన్ని తక్కువ ధరకే ఇస్తున్నారు. ఆపై వారిపై నమ్మకం కుదిరాక నేరగాళ్లు చెప్పిన మాటలు వింటూ రూ.లక్షలు, రూ.కోట్లలో అప్పగిస్తున్నారు. చివరికి చేసేదేమీ లేకపోయేసరికి మోసపోయామని గ్రహిస్తున్నారు. రోజులు గడుస్తున్నా బంగారం చేతికి అందకపోవడంతో బాధితులు వారిని ప్రశ్నించగా, విదేశాల నుంచి వస్తోందని వాయిదా వేస్తూ చివరకు పత్తా లేకుండా పోతున్నారు.

**నకిలీ తాకట్టు కేంద్రాలు**
'మీ బంగారాన్ని మా వద్ద తాకట్టు పెట్టండి, అధిక మొత్తంలో రుణం తీసుకోండి' అంటూ కొన్ని నకిలీ తాకట్టు కేంద్రాలు ఎక్కడికక్కడ పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఆర్బీఐ గుర్తింపు పొందిన బ్యాంకులు, రుణ సంస్థల్లోనే బంగారాన్ని తాకట్టు పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

## శభరిమలకు పాదయాత్ర

- **ప్రారంభించిన ఏబీఏపీ అధ్యక్షుడు లక్ష్మణ్**



**టీ మీడియా అక్టోబర్ 27,మంచిర్యాల బ్యూరో:**
జిల్లా శ్రీరాంపూర్ కాలనీకి చెందిన అయ్యప్ప భక్తుడు బోడ రామకృష్ణ అయ్యప్ప మాల ధరించి మహా పాదయాత్రగా శభరిమలకు భయలుదేరారు. సోమ వారం శ్రీరాంపూర్ లోని శ్రీ భక్తాంజనేయ ఆలయం నుంచి ప్రారంభించిన యాత్రను అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ(ఏబీఏపీ) శ్రీరాంపూర్ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, రాష్ట్ర మీడియా ఇంచార్జి బాస్కరి రాజేశం, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డిలు ప్రారంభించారు. ముందుగ ఆలయంలో వేద పండితులు కొమ్మెర విజయశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప భక్తుడు రామకృష్ణను శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానం గురుస్వాములు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతు 1400 కిలో మీటర్ల దూరంలోని శభరిమలకు పాదయాత్ర చేయనున్నారని చెప్పారు. పంబా నదికి చేరి శభరిమల అయ్యప్ప స్వామిని 45వ రోజు అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వనమాల సత్యనారాయణ, దాసరి నవీణ్, జక్కెన రమేష్, బోడ రాజేష్, గంగాధర్, కేతిరెడ్డి భరత్ రెడ్డి, కొండి రజినీకాంత్, ఎగ్గడి వినోద్ కుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామి ఉద్దాల మహోత్సవం

**టీ మీడియా ,అక్టోబర్ 27,చిన్న చింతకుంట:**



మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం వడ్డేమాన్ గ్రామంలో శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి నియమ నిష్టలతో రెండు పూటల స్థానం ఒక్క పూట భోజనంతో ఉద్దాల మండపంలో పది రోజులపాటు స్వామి వారి పాదుకలను తయారు చేస్తారు. పూర్వం స్వయంభు వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల నుండి కుబేరుని అప్పులు తీర్చలేక, కృష్ణా నది మీదుగా వస్తుండగా, కృష్ణమ్మ ప్రత్యక్షమై వెంకటేశ్వర స్వామి కాళ్లకు పాదరక్షలు లేకుండా వస్తున్నారని, పాదరక్షల కొరకు కాంచన గృహ, కురుమూర్తి కొండల్లో కొలువుదీరిన సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి చుట్టుపక్కల గ్రామాలు తిరుగుతూ ఉండగా కాలికి ముల్లు గుచ్చుకొని రక్తం రావడం చూసిన కృష్ణమ్మ ఉక్క చెట్టి వాగు సమీపంలో ఉన్న వడ్డేమాన్ గ్రామంలో ఉన్న దళితులను పాదరక్షలు మీరు చేయాలంటూ, చెప్పినట్లు పూర్వీకులు చెప్పారు, పాదరక్షలు ఎలా చేయాలనే కురుమూర్తి స్వామివారిని అడగగా, అమావాస్య రోజు కృష్ణానది నీటితో స్నానం చేసి, వాగులో ఉన్న ఇసుకను తీసుకొచ్చి, ఉద్దాల మండలంలో ఉంచగా, స్వామి వారి పాదాలు ఇసుకలో అచ్చులు, పడతాయని, ఆ అచ్చుల ప్రకారం స్వామి వారికి పాదకలు తయారు చేస్తున్నామని, దళితులు తెలిపారు చెబుతున్నారుతూర్పున ముఖమైన ఆవు చర్మంతో, నియమ నిష్ఠలతో ఒంటి పూజ భోజనం, పది రోజులుగా ఉద్దాల మండపం లోనే ఉండి, పదరక్షలు తయారు చేస్తామని తయారీదారులు తెలిపారు

## వందల కోట్లు సంపాదించిన పుట్ట మధూకర్

- **సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**టీ మీడియా , అక్టోబర్ 27 ,కరీంనగర్:**




పుట్ట మధూకర్అవినీతి చరిత్ర,, నేర చరిత్ర ప్రజలందరికీ తెలుసునని అంటూ లేనిదాన్ని సృష్టించి ఆరోపణలు చేస్తున్న పుట్ట మధూకర్ పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిఫైర్ అయ్యారు. అవినీతి చరిత్ర నేర చరిత్ర కలిగిన పుట్ట మధూకర్ ఒక్కసారి ఎమ్మెల్యే అయితేనే వందల కోట్ల రూపాయలు సంపాదించారని అన్నారు. అటువంటి పుట్ట మధూకర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తున్న శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేస్తే ప్రజలే తరిమికొడతారని, కాంగ్రెస్ నాయకులం కూడా చూస్తూ ఊరుకోమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. శ్రీధర్ బాబు కు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక లేనిదాన్ని సృష్టించి అనవసర ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు.

## ఆధునిక సదుపాయాలతో జూనియర్ కళాశాల


- **ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్**

**టీ మీడియా , అక్టోబర్ 27 ,గోదావరిఖని:**



విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన జూనియర్ కళాశాల నిర్మాణం చేపడతామని రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం గోదావరిఖనిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, స్థానిక విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన ప్రభుత్వ జూనియర్ కళాశాల త్వరితగతిన నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను వేళ



- ప్రజలకు జాగ్రత్తలు ఇవే

**టీ మీడియా , అక్టోబర్ 27 , అమరావతి :**

మొంథా తుపాను దూసుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. మొంథా తుపాను వేళ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. వాటికి సంబంధించిన వివరాలు ఇలా.

సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దు.

ప్రజలందరూ భయపడకుండా ప్రశాంతంగా ఉండాలి.

అత్యవసర కమ్యూనికేషన్ కోసం మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకుంటూ ఉండాలి.వాతావరణ హెచ్చరికల కోసం %వామీ%లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ఛాఫ్ చేయాలి. అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు, గ్యాస్ కనెక్షన్లను తీసి వేయాలి. తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి.మీ భద్రత, మనుగడ కోసం అవసరమైన వస్తువులతో అత్యవసర వస్తు సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలి.ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలిమీ పత్రాలు, సర్టిఫికెట్లు?, విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలి.మీ ఇళ్లు సురక్షితం కాకపోతే తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ఆశ్రయానికి చేరుకోవాలి.పాత భవనాలు, చెట్లు, విద్యుత్తు తీగలు, స్తంభాల కింద ఎప్పుడూ ఉండకూడదు.పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వాటిని వదిలేయాలి.

**ఎదుర్కొనేందుకు మేమంతా సిద్ధం**

మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమైంది. కడప కలెక్టరేట్ నుంచి క్షేత్రస్థాయి అధికారులతో ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్ ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. విపత్తును ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

**అప్రమత్తమైన యంత్రాంగం**

మొంథా తుపాన్ ప్రభావంతో చిత్తూరు జిల్లాలో 3 రోజులు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎప్పటికప్పుడు అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

**చేపట్టిన చర్యలు**

జేసీబీలు, క్రేన్‌లను అందుబాటులో ఉంచారు.

నదులు, కాజ్‌వేలు ఉద్ధృతంగా పారే అవకాశం ఉన్న చోట ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

సముద్రతీర ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలకు సందర్శకులకు అనుమతి ఇవ్వడం లేదు.

**ప్రజలకు సూచనలు ఇలా**

తుపాన్ ప్రభావంతో భారీగా గాలులు వీచే అవకాశం ఉంది.

హోర్డింగ్, చెట్ల వద్ద ఎవరూ ఉండొద్దు. తీర ప్రాంతాల ప్రజలు ఈ నెల 29 వరకు అత్యవసర పరిస్థితిల్లో తప్ప, ప్రయాణాలు చేయొద్దు అని అధికారులు సూచించారు.

**పోలీసు శాఖ ఆధ్వర్యంలో**

నీటి ప్రవాహం అధికంగా ఉన్న చోట, అత్యవసర సమయాల్లో సహాయక చర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశించారు. సిబ్బంది కోసం రేడియం స్టిక్కర్? జాకెట్లు, రెయిన్ కోట్లు అందుబాటులో ఉంచామని ఎస్పీ తెలిపారు.

**విద్యుత్తు శాఖ**

ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ పలుమార్లు విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో యుద్ధ ప్రాతిపదికన సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**కంట్రోల్ రూంల ఏర్పాటు**

మండల స్థాయి, డివిజన్, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. అలాగే ప్రత్యేక అధికారులను నియమించారు.మొంథా తుపాను శ్రీకాకుళం జిల్లాలో 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని ఇప్పటికే వాతావరణశాఖ హెచ్చరించింది. రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురవడంతో పాటు గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని అధికారులు చెబుతున్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. వరి కోతలు నాలుగు రోజులు ఆపాలని చెబుతున్నారు. తుపాను పర్యవేక్షణకు ప్రభుత్వం ఐఏఎస్ సీనియర్ అధికారి కేవీఎన్ చక్రధరబాబును ప్రత్యేకాధికారిగా నియమించింది.తుపాను ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదివారం అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు రద్దు చేశారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి అచ్చెన్నాయుడు ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్పీలతో పాటు జలవనరులశాఖ, విద్యుత్తు అధికారులతో మాట్లాడారు. ఎలాంటి సమాచారమైనా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం నంబరు 08942-240557 కు తెలియజేయాలని పేర్కొన్నారు.

జిల్లా కేంద్రంలోని వంశధార, జలవనరులశాఖ కార్యాలయాల్లోనూ ప్రత్యేక కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశారు. ఎస్‌ఈలు రామచంద్రరావు, పొన్నాడ సుధాకర్ వీటిని పర్యవేక్షించనున్నారు. ఇక్కడ మూడు షిఫ్టుల్లో సిబ్బంది విధుల్లో ఉంటారు. భారీ వర్షాలు, వరదలతో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులను నేరుగా తెలియజేయొచ్చని సంబంధిత అధికారులు సూచించారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు, ఇతర సమస్యలను ఈ కింది నంబర్లకు తెలియజేయాలని ఈపీడీసీఎల్ ఎస్‌ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు.

ఫ్లోర్ మానిటరింగ్ సెల్ : 94906 12633 శ్రీకాకుళం డివిజన్ :94906 10010,టెక్కలి డివిజన్ : 94906 10050,పలాస డివిజన్ : 73966 15568 , 62816 55632, 95505 68756, 79813 10114,

**28న సంప్రదించాల్సిన నెంబర్లు:**

99630 63842,82971 71805,80744 39492,95735 94796,

ఇవీ కంట్రోల్ రూంల ఫోన్ నంబర్లు:

కలెక్టర్ కార్యాలయం: 08562-246344,కడప ఆర్డీవో: 08562-295990,జమ్మలమడుగు: 9502836762,బద్వేలు: 6301432849, పులివెందుల: 8919134718,



## వైభవంగా కార్తీక ఉత్సవాలు ప్రారంభం

- భారీగా పోటెత్తిన భక్తులు

**టీ మీడియా అక్టోబర్ 27,బెల్లంపల్లి:**

బెల్లంపల్లి మండలంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక సోమవారం ఉత్సవాలను దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. అర్చకులు సతీష్ శర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య రాజరాజేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి మొదటి సోమవారం భక్తులు బుగ్గకు పోటెత్తారు.భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ అధికారులు నీడ కల్పించేందుకు షామియానాలు ఏర్పాటు చేశారు. శుభ్రమైన నీటితో కోనేరును స్నానాలకు సిద్ధం చేశారు. నాగులమ్మ గుడి తో పాటు భక్తాంజనేయ దేవాలయాన్ని ప్రత్యేక పూజలకు సిద్ధం చేశారు. బెల్లంపల్లికి చెందిన శ్రీవాసవి భజన బృందం, సహాయక సంఘం సభ్యులు ప్రత్యేక భజనలు నిర్వహించారు. గర్భగుడిలో రాతి శివలింగానికి ప్రత్యేక ఆరాధన చేసి అర్చకులు సతీష్ శర్మ సమక్షంలో అన్నదాత మిడిల్ రాజశేఖర్, మాధురి దంపతులు(మందమర్రి) అన్న పూజ నిర్వహించారు. పూజల్లో తాండూర్ మాజీ ఎంపీపీ, బుగ్గ దేవాలయ చైర్మన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు, ఎండోమెంట్ ఆఫీసర్ జి. బాపిరెడ్డి, బుగ్గ రాజేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

- ఎంపీడీఓకు వినతిపత్రం



**టీ మీడియా అక్టోబర్ 27, మెదక్ ప్రతినిధి:**

మండలం లో వివిధ గ్రామాలలో పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సోమవారం ఎంపీడీఓ మధులత కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు మాట్లాడుతూ గ్రామాలలో చాలిచాలని జీతాలు వచ్చిన, జీతం సమయానికి రాకున్నా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు బెల్లం, నూనె, సబ్బులు, మాస్క్, గ్లౌజ్, గాంషుస్ వంటివి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచుల పదవికాలం పూర్తి అయిన తర్వాత ఏ ఒక కార్మికుడికి యూనిఫామ్ ఇవ్వలేదని పాతవి చినిగిపోయిన వాటినే వేసుకొని పనులు చేస్తున్నారని గుర్తుచేశారు. వెంటనే యూనిఫామ్, మిగతా సమస్యలు పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చంద్రయ్య, సత్యనారాయణ, బీక్షపతి, నర్సింలు, దుర్గయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సత్వర న్యాయం

- బాధ్యత క్రమశిక్షణగా విధులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**టీ మీడియా అక్టోబర్ 27: మెదక్ ప్రతినిధి:**

పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలని, వృత్తి యందు నిబద్ధత క్రమశిక్షణ, బాధ్యత గా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలుగా సూచించారు.సోమవారం మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మెదక్ జిల్లాకు నూతన ఎంపీడీవోలుగా ఎంపికైన 07 బాధ్యతలు స్వీకరణ. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు. వారితో సమావేశమై ముఖ్యమైన సలహాలు సూచనలుఅందించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోలు పాత్ర కీలకంగా ఉంటుందని, పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు పోతూ ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని, సూచించారు.కొత్తగా కేటాయించబడిన ఎంపీడీఓ పేరుబాధ్యతలు చేపట్టిన వారిలో తూప్రాన్ (టీ.శాలిక తేలు),నార్సింగి వి. (ప్రీతి రెడ్డి), వలుస శ్రేయంత్ హవేలీ ఘన్పూర్, బానోత్ ప్రవీణ్ (చిలిపిచేడ్), వేద ప్రకాశ్ రెడ్డి (అల్లాదుర్గ్) ఈ ఐదు మంది అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగాఈరోజు బాధ్యతలు స్వీకరించారు.

## రామగుండంను మెడికల్ హబ్‌గా మారుస్తా

- నష్టాలను భరించుకుంటేనే అభివృద్ధి లక్ష్యం
- ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్



**టీ మీడియా అక్టోబర్ 27,గోదావరిఖని:**

ఎవరేమనుకున్నా... అభివృద్ధిలో నా పంతం తగ్గదని... కొన్ని నష్టాలు భరించుకుంటేనే అనుకున్న లక్ష్యంకు చేరుకుంటామని అతి త్వరలోనే రామగుండంను మెడికల్ హబ్ గా మీ ముందుకు తీసుకొస్తానని.. అత్యవసరంగా గుండె చికిత్స కోసం హైదరాబాద్, కరీంనగర్ దాకా వెళ్లొద్దనేదే నా తపనంత అని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ ఎంఎస్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఆపరేషన్ ఇక్కడే జరిగేలా సింగరేణి దవాఖాన వెనుకాల రూ.25 కోట్లతో క్యాథలాక్ సెంటర్ నిర్మాణం జరుగుతుందని, అలాగే సిమ్స్ ను అద్భుత కళాశాల, ఆస్పత్రిగా తీర్చిదిద్దుతానని.. ఈరోజు విమర్శలు చేసిన వారే రేపు రామగుండంను చూసి ఆశ్చర్యపోయేలా చేస్తానని.. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని అభివృద్ధిని తాను రెండేళ్లలోనే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధరబాబు సహకారంతో రామగుండంకు రూ.800 కోట్లు తీసుకవచ్చి ఈ ప్రాంత రూపురేఖలు మారుస్తుంటే ఓర్వలేకపోతున్నారని.. వారి విమర్శలు నేను పట్టించుకోను.. అని తెలిపారు.రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం జరుగుతుందనీ, మరో రూ.30 కోట్లతో అక్కడే క్రీడా మైదానం కూడా చేపడుతామన్నారు. నేను మొదటి నుంచి మొండిఘటుడినని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీపడే ప్రసక్తి లేదన్నారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ లాంటి నగరాల సరసన రామగుండం త్వరలో చేరబోతుందనీ, ఇప్పుడు వెనుకాల మాటలు అన్నవారే రేపు ఈ నగరంను చూసి ఆశ్చర్యపోయే పరిస్థితి తీసుకవస్తానన్నారు. ముఖ్యంగా గుండె వ్యాధులతో హైదరాబాద్ కు వెళ్లేలోపే మనలోని ఎంతోమంది బంధువులు చనిపోయిన సంఘటనలు చూస్తున్నామనీ, అలాంటి పరిస్థితి రావొద్దని రూ.25 కోట్లతో సింగరేణి ఆస్పత్రి వెనుకాల క్యాథలాక్ సెంటర్ నిర్మాణం జరుగుతుందనీ, అనుభవజ్ఞులైన వైద్యులతో ఇక్కడే గుండె శస్త్ర చికిత్సలు జరుగుతాయన్నారు.అలాగే ఇటీవలనే రూ.50 కోట్లతో ఐటీఐని ఏటీసీగా నిర్మించుకున్నామనీ, ఇప్పటికి వంద అడ్మిషన్లు జరిగాయన్నారు. నర్సింగ్ కళాశాల నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతుందన్నారు. సిమ్స్ కళాశాలకు మరిన్ని నిధులు తీసుకవచ్చి అద్భుతమైన ఆస్పత్రి, కళాశాలగా నిర్మించుకుంటున్నామనీ, అటుగా 80 ఫీట్లతో విశాలమైన రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 400 మంది నర్సింగ్ సిబ్బందితో రోజూ 2వేల ఓపీ సేవలు అందుతున్నాయన్నారు. ఇక రోడ్ల అభివృద్ధి విషయంలో ఎక్కడ కూడా వెనక్కి తగ్గేది లేదన్నారు. కొన్ని నష్టాలు జరగడం నాకూ బాధగానే ఉందనీ, కానీ నగరాల జాబితాలో చేరాలంటే తప్పదన్నారు.రెండేళ్లలో ప్రభుత్వం రూ.800 కోట్లు తీసుకవచ్చానని గర్వంగా చెబుతున్నానని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం వద్ద 800 మెగావాట్ల బీ పవర్హౌస్ నిర్మాణం జరిగి తీరుతుందన్నారు. సింగరేణి, ఎన్టీపీసీ సంస్థల సీఎస్సార్ నిధులను పదేళ్లలో అభివృద్ధికి కేటాయించలేదనీ, తాను గెలిచాక ముందుగా ఇక్కడి పరిశ్రమల యాజమాన్యంతో చర్చించి అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తున్నానన్నారు. అతి త్వరలోనే గోదావరిఖని నగరంను అద్భుతమైన నగరంగా ప్రజలు చూడబోతున్నారనీ, ఈ విషయంలో ఎక్కడ కూడా వెనుకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చిన యువకులు

**టీ మీడియా, అక్టోబర్ 27, టేక్మాల్:**



ఎవరో వస్తారని ఎదురు చూడకుండా సమాజ సేవకు మేము సైతం అంటూ కొందరు యువకులు గుంతలు పూడ్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సోమవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రమైన టేక్మాల్ చౌరస్తాలో ఏర్పడ్డ ప్రమాదకర గుంతలను ఎవరు పట్టించుకోకపోవడంతో తామెందుకు ఆ గుంతలను పూడ్చకూడదనుకున్నారో ఏమో. కానీ జెసిబి లను ట్రాక్టర్లను సమకూర్చుకొని ప్రమాదకర గుంతల్లో మట్టిని పోసి పూడ్చిచేశారు. సమాజ సేవకు వీరందరినీ ఎస్సై రాజేష్ అభినందించారు. ఇందులో శంకర్ నాయక్, మతిన్, లింగం, సిద్ధ రాములు, రమేష్ నాయక్, లాలూ నాయక్, నరసింహారెడ్డి, గోవింద చారి, చాకలి భూమయ్యలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

- ఎస్సై రాజేష్




**టీ మీడియా అక్టోబర్ 27: టేక్మాల్:**

జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నిర్మూలనపై దృష్టి సాధించిన పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా సోమవారం మెదక్ జిల్లా టేక్మాల్ చౌరస్తా లో సందర్భంగా గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా టేక్మాల్ ఎస్సై రాజేష్ తన పోలీసు సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటళ్లు, ఆర్టీసీ బస్సు బస్టాండ్ , బస్సులు, వ్యాపార సముదాయాలు, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ తో పోలీసు బలగాలతో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎస్సై రాజేష్ మాట్లాడుతూ మండలంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా ఈ తనిఖీలు జరిపినట్లు ఎస్సై తెలిపారు అదే విధంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ తనిఖీలు చేయడం జరుగుతుందని ఎస్సై పేర్కొన్నారు. నేటీ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎసై సూచించారు.

## మునిసిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి



**టీ మీడియా, అక్టోబర్ 27,మేడ్చల్:**

కొంపల్లి, దూలపల్లి, గుండ్లపోచంపల్లి, దుండిగల్ మేడ్చల్, తుంకుంట మునిసి పాలిటీలలో ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు లేకపోవడం వల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఎన్నికలు జరిగితే వారికి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. వార్డుల విభజన, రిజర్వేషన్లు పూర్తి చేసి త్వరలో ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నము.జెమ్మి నాగామణి కొంపల్లి. మాజీ సర్పంచ్ కావలి గణేష్ .మాజీ సర్పంచ్ దుండిగల్ .బైరి ఈశ్వర్ మాజీ సర్పంచ్ గుండ్లపోచంపల్లి .యు. సత్యనారాయణ మాజీ చైర్మన్ మార్కెట్ కమిటీ మేడ్చల్ మలన్‌లలి అనిత లలి మాజీ జడ్పీటీసీ శామీర్పేట్ జె. దేవరాజ్ మాజీ కౌన్సిలర్ మేడ్చల్ మున్సిపాల్ యు.మహేష్ మాజీ వార్డ్ మెంబర్ లింగపూర్ బి.మధుసూదన్ మాజీ వార్డ్ మెంబర్ దులపల్లి.పాల్గొన్నారు.

## పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ




**టీ మీడియా అక్టోబర్ 27,పెద్దపల్లిబ్యూరో :**

లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తెలిపారు. సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని, జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామన్నారు.మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని, మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు



**టీ మీడియా,అక్టోబర్ 27,ఎండపల్లి:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి మండల అధ్యక్షులు చెన్నకుమార స్వామి అధ్యక్షణ లో నవంబర్ 1వతేదిన హైదరాబాద్ లో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలనీ ఉమ్మడి మండలాల దళిత బంధావులను కోరారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.దళితుల ఆత్మగౌరవం,కంటే తమకు ఏది ముఖ్యం కాదని,దళిత జాతి ఆత్మ గౌరవానికిఆటంకంకలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని.ఆత్మగౌరవాన్ని చంపుకొనిరాజీపడటమంటే ప్రాణం లేని నిర్జీవంతో సమానమని కోర్టులో విచారణ జరుగు తున్నప్పుడు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడని ఇది ఎంత బాధాకరమైన విషయమని ఆవేదనవ్యక్తంచేశారు.రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని బార్ అసోసియేషన్ నుండి శాశ్వతంఘా రద్దు చేయాలని, వెంటనే అతనిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి డిమాండ్ చేశారు.

## సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

(మొదటిపేజీ తరువాయి...)


కుటుంబంలో జన్మించారు. 1981లో అక్కడి ప్రభుత్వ పోస్ట్‌గ్రాడ్యుయేట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1984లో రోహతక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీలో లా డిగ్రీ పట్టా అందుకున్నారు. అనంతరం హిసార్‌లోనే న్యాయవాద వృత్తి మొదలుపెట్టారు. 1985లో పంజాబ్ హరియాణా హైకోర్టులో ప్రాక్టీసు చేయడం కోసం ఛండీగడ్‌కు వెళ్లారు. ఆ తర్వాత 2000 జులై 7న అత్యంత పిన్నవయస్సులో హరియాణా అడ్వొకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. 2004 జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం 2018 అక్టోబరు 5న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి అందుకున్నారు. దీంతో పాటు 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు.

**కీలక తీర్పులు**

జస్టిస్ సూర్యకాంత్ దాదాపు రెండు దశాబ్దాల పాటు సేవలు అందించారు. ఆర్టికల్ల 370 రద్దు, వాక్? స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, అవినీతి నిర్మూలన, లింగ సమానత్వం వంటి అంశాలపై కీలకమైన తీర్పులు ఇచ్చారు. రాజద్రోహ చట్టాన్ని నిలిపివేయాలని చెప్పిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్? కూడా ఉన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను ప్రోత్సహిస్తూ, సూర్యకాంత్ జస్టిస్ బిహార్‌లో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనంతరం, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో తొలగించబడిన 65 లక్షల పేర్ల వివరాలు ప్రజలకు వెల్లడించాలంటూ ఎన్నికల కమిషన్‌ను ఆదేశించారు. సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్‌తో సహా అన్ని న్యాయవాద సంఘాలలో మహిళలకు మూడో వంతు స్థానాలను కేటాయించాలని ఆదేశించిన ఘటన కూడా జస్టిస్ సూర్యకాంత్?. ఈ తీర్పు న్యాయరంగంలో లింగ సమానత్వానికి దారితీసిన కీలక అడుగుగా పరిగణించబడింది.వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకాన్ని ఆయన సమర్థించారు. ప్రస్తుతం ఆయన సైన్యంలో మహిళా అధికారుల స్థిర నియామక హక్కులపై పిటిషన్లు కూడా విచారిస్తున్నారు. 1976 అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీ తీర్పును కొట్టివేసిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. తద్వారా ఆ విశ్వవిద్యాలయానికి మైనారిటీ హోదాపై పునర్విచారణకు మార్గం సుగమమైంది. సూర్యకాంత్ పెగాసస్ స్పైవేర్? గూఢచారి సాఫ్ట్‌వేర్ కేసు విచారణలో భాగమయ్యారు. ఆయన నేతృత్వంలోని బెంచ్, సైబర్ నిపుణుల కమిటీని నియమించింది. జాతీయ భద్రత పేరుతో ఉచిత పాస్? పొందలేమని పేర్కొంది. 2022లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో జరిగిన భద్రతా లోపంపై దర్యాప్తు చేసేందుకు నియమించిన కమిటీలో జస్టిస్ కుమార్? కూడా ఉన్నారు.

## రైతులకు సౌకర్యవంతమైన మార్కెట్

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



**టీ మీడియా,అక్టోబర్ 27,జడ్చర్ల:**

రైతులకు సౌకర్యవంతంగా మక్కల కొనుగోలు మార్కెట్ ప్రారంభించుకోవడం జరిగిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మండలంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో గంగాపురం కొత్త మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, రైతులు తమ పంటలకు సరైన ధర పొందే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.మక్కల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించామని చెప్పారు. రైతులు మార్కెట్ ధరలపై అవగాహన కలిగి, పిఎసిఎస్ ద్వారా నేరుగా అమ్మకాలు నిర్వహించుకోవడం వల్ల మధ్యవర్తుల దోపిడీకి అవకాశం ఉండదని అన్నారు. పంటల సేకరణ కేంద్రాల ఏర్పాటు ద్వారా రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం అందుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమాఖ్య ప్రతినిధులు, పిఎసిఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పోలీసుల సైకిల్ ర్యాలీ



**టీ మీడియా అక్టోబర్ 27,ముస్తాబాద్ :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నాయకులతో కలిసి పోలీసులు సైకిల్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో అమరులైన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అమరులైన పోలీసులకు ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరు సమాజంలో బాధ్యతగా మెరుగైన సమాజ నిర్మాణంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, గజ్జల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, భాను, ఆంజనేయులు, నాయకులు, యువకులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో కార్తీక సందడి..

**టీ మీడియా అక్టోబర్ 27,సుల్తానాబాద్ :**



కార్తీకమాసం సందర్భంగా మొదటి సోమవారంను పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది, ఉదయాన్నే భక్తులు దేవాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. దంపతులు పూజారులకు దీపదానం చేశారు. పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, సాంబశివ దేవాలయం, శివాలయం, గుడి మిట్టపల్లి శివాలయం, పెరిగిద్ద ఆంజనేయస్వామి దేవాలయాల్లో పూజారులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.అలాగే ప్రతిరోజు తెల్లవారుజామున సాంబశివ దేవాలయం నుండి పూజారి పారువెల్ల రమేష్ తీసుకువస్తున్న జ్యోతికి భక్తుల నుండి మంచి స్పందన లభిస్తుంది. పెద్ద ఎత్తున భక్తులు ఈ నగర సంకీర్తనల్లో పాల్గొంటున్నారు. ఇందులో దేవాలయల పూజారులు పారువెల్ల రమేష్ శర్మ, సౌమిత్రి శ్రావణ్ కుమార్, వల్ల కొండ మహేష్, పోలస అశోక్, కొండపలకల అభిలాష్ లు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులను ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు.

## పార్కింగ్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ

**టీ మీడియా అక్టోబర్ 27,మందమర్రి:**



ఏరియాలోని వర్క్ షాప్ కార్మికుల సౌకర్యార్థం నూతన మోటార్ సైకిల్ స్టాండ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. వర్క్ షాప్ ఆవరణలో సోమవారం ఎఐటియుసి నాయకులు మోటర్ సైకిల్ స్టాండ్ నిర్మాణానికి పూజలు నిర్వహించి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎఐటీయుసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్ మాట్లాడుతూ వర్క్ షాప్ ఆవరణలో ఇదివరకు ఉన్న మోటార్ సైకిల్ స్టాండ్ కార్మికులకు సరిపోవడం లేదని నూతనంగా మరో స్టాండ్ నిర్మాణం చేపట్టాలని గుర్తింపు సంఘం ప్రతిపాదన మేరకు ఏరియా అధికారులు నూతన మోటార్ సైకిల్ స్టాండ్ నిర్మాణానికి అంగీకరించడంతో నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. గుర్తింపు సంఘం ఏఐటియుసి కార్మికుల హక్కుల సాధనతో పాటు వారి సంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.